బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి గర్హనీయం

కథలాపూర్, జనవరి 12: యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై జరిగిన దాడిని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే దాడి జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ చేసిన మోసాలపై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కార్యాలయంపై దాడి చేశారన్నారు. పాలనా వైఫల్యాలను ఎత్తిచూపిన ప్రధాన ప్రతిపక్షంపై దాడులు చేయడమే ఇందిరమ్మ రాజ్యామా..? అని ప్రశ్నించారు. పదేళ్ల పాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ... కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ శ్రేణుల జోలికి వస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

కొండపై నుంచి దూకి యువకుడి ఆత్మహత్యా యత్నం

మల్యాల, జనవరి 12: కొండగట్టు అంజన్న ఆలయ అనుబంధ ఆలయమైన భేతాళస్వామి ఆలయానికి వెనుకవైపు ఉన్న కొండరాయిపై నుంచి ఆదివారం ఓ యువకుడు దూకి ఆత్మహత్యాయత్నం చేశాడు. ఏఎస్ఐ, కొండగట్టు ఔట్‌పోస్ట్ ఇన్‌చార్జి చిలుక శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల మండల కేంద్రానికి చెందిన తునికి మహిపాల్ ఆదివారం వేకువజామున 3.30 గంటల సమయంలో కొండపై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేశాడు. అరుపులు విన్న స్థానికులు ఆలయ పరిధిలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెళ్లి యువకుడిని బయటకు తీసుకువచ్చి, అంబులెన్స్‌లో దవాఖానకు తరలించినట్లు తెలిపారు.

కిరాణా దుకాణంలో చోరీ

కొడిమ్యాల, జనవరి 12: మండలంలోని పూడూర్ గ్రామంలో జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఓ కిరాణా దుకాణంలో శనివారం రాత్రి చోరి జరిగినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పూడూర్‌లోని మోక్షిత్ కిరాణా దుకాణం షెటర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు పైకి ఎత్తి, లోపలికి చొరబడి రూ. 3 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. బాధితుడు నంది వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర షెటర్ లిఫ్టింగ్ దొంగలుగా గుర్తించినట్లు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

మేడిపల్లి, జనవరి 12: తొంబర్‌రావుపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం మేడిపల్లి నారాయణ మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్యామ్‌రాజ్ తెలిపారు. రూ. 46,590 నగదు, 5 ద్విచక్ర వాహనాలు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మేడిపల్లి, జనవరి 12: భీమారం మండలం గోవిందారం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల నర్సయ్య, పుల్లూరి దేవయ్య, నల్లపు శేఖర్, బింగి స్వామి, ప్యాట వెంకటేశ్, నరహరి, లింగాల తిరుపతి, కోరెపు భూమయ్య, కుంట వెంకటేశ్, జంగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలోంచి పుస్తెలతాడు చోరీకి యత్నం

మల్యాల, జనవరి 12: మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన ఓ మహిళ మెడలోంచి పుస్తెలతాడును తెంపేందుకు యత్నించిన ఇద్దరు యువకులను స్థానికులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రామన్నపేట గ్రామానికి చెందిన వెల్మ సుగుణమ్మ రోజూ వారీగా మోడల్‌స్కూల్ సమీపంలో రైల్వేట్రాక్ పక్కన గల తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేసుకుంటున్నది. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆమె వద్దకు వెళ్లి మెడలోంచి పుస్తెలతాడును తెంపేందుకు యత్నించగా, కేకలు వేయడంతో పారిపోయారు. సుగుణమ్మ కేకలను విన్న గ్రామస్తులు సదరు యువకులను వెంబడించి పట్టుకొని, చితకబాదారు. పట్టుబడిన యువకులు రాజారాం గ్రామానికి చెందిన వారని తెలిసింది. ఈ విషయమై మల్యాల ఎస్ఐ నరేశ్‌కుమార్‌ను వివరణ కోరగా సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడిపందాలు, జూదం ఆడితే చర్యలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాములు, పక్కన పోలీస్ అధికారులు

మారుతీనగర్, జనవరి 12: సంక్రాంతిని పురస్కరించుకొని కోడిపందాలు, జూదం ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని మెట్‌పల్లి డీఎస్పీ రాములు సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. చిన్నారులు పతంగులు ఎగురవేసే క్రమంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, చైనా మాంజా వాడొద్దని, దుకాణాల్లో విక్రయించవద్దన్నారు. పండుగకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ఇంట్లో విలువైన వస్తువులతో పాటు నగదు ఉంచుకోవద్దన్నారు. ఈ సమావేశంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలను కాపాడాలి

జగిత్యాల, జనవరి 12: తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలను ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి కోరారు. జిల్లా కేంద్రంలోని మేరు సంఘం భవనంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మహిళల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పోటీల్లో విజేతలకు మున్సిపల్ చైర్‌పర్సన్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లావణ్య-ప్రవీణ్, మేరు సంఘం అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేశం, ఉపాధ్యక్షుడు రాగిళ్ల నారాయణ, కోశాధికారి మల్లేశ్, సహాయ కార్యదర్శి రాపర్తి రమాదేవి, కోశాధికారి మ్యాతరి మహేశ్, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యువజన సంఘం నాయకులు

మేడిపల్లి: వెంకట్రావుపేటలో వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సభ్యులు

ఘనంగా వివేకానంద జయంతి

- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు

జగిత్యాల/ధర్మపురి/సారంగాపూర్/కొడిమ్యాల/కోరుట్ల/మల్లాపూర్/ కోరుట్ల రూరల్/ మల్యాల/ మేడిపల్లి, జనవరి 12: జిల్లా వ్యాప్తంగా ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహాలు, చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా, జగిత్యాలలోని వివేకానందుడి విగ్రహానికి జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక-ప్రవీణ్, కౌన్సిలర్ బొడ్ల జగదీశ్, నాయకులు వొల్లెం మల్లేశం, చింత గంగాధర్, వెంకటేశ్వర్లు, గంగాధర్, పెండం గంగాధర్, నిర్వాహకులు లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే, వివేకానందుడి విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీ నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి, డాక్టర్ బోగ శ్రావణి, బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీర్‌పూర్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని గ్రామాల్లో స్వామి వివేకానంద చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ అధ్యక్షుడు బండారు రవి, ప్రధాన కార్యదర్శి గర్షకుర్తి రమేశ్, నాయకులు ఆడెపు నర్సయ్య, పాత రమేశ్, ఓగుల అజయ్, వొద్దిపర్తి మధుకుమార్, రవితేజ, కస్తూరి లక్ష్మణ్, ఎల్లేశ్, మధు, నాని, జగదీశ్, ధర్మ జాగరణ సమితి నాయకులు, యువకులు పాల్గొన్నారు. కొడిమ్యాలలోని వివేకానంద విగ్రహం వద్ద, బీజేపీ కార్యాలయంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ నర్సింహారెడ్డి, రేకులపల్లి రవీందర్‌రెడ్డి, ఏనుగు ఆదిరెడ్డి, మంచాల శ్రీనివాస్, బొమ్మ సురేశ్, హరికృష్ణ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం కల్లూరు రోడ్డులోని వివేకానందుడి విగ్రహానికి యువజన సంఘాల ప్రతినిధులు, ఏబీవీపీ, వీహెచ్‌పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే, పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో యువజన సంఘం, సీ ప్రభాకర్ భవన్‌లో గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో యువజన నాయకులు మోటూరి రాజు, అల్లాడి దినేశ్, విశ్వనాథం, రాములు, భాస్కర్, నర్సయ్య, సాగర్, శంకర్ పాల్గొన్నారు. ధర్మపురిలోని వివేకానందుడి విగ్రహానికి విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. దమ్మన్నపేటలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి వేడుకలు నిర్వహించారు. మెట్‌పల్లి మండలం వెల్లుల్ల, మెట్లచిట్టాపూర్, బండలింగాపూర్ గ్రామాల్లోని వివేకానందుడి విగ్రహాలకు నాయకులు, యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్లుల్లలో మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య, యువకులు లక్కంపెల్లి శివప్రసాద్, ఆనంద్, ఫక్రొద్దీన్, సత్తుల్, ముత్యాల నరేశ్, బానాల ముత్తయ్య, రవి, సాగర్, నవనీత్, చక్రపాణి పాల్గొన్నారు. మల్యాలలోని బ్లాక్ చౌరస్తాలో గల వివేకానందుడి విగ్రహానికి అధికారులు, యువజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, యువజన సంఘం నాయకులు బోడ గోవర్ధన్, మిట్టపల్లి సుదర్శన్, బొట్ల ప్రసాద్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, వీరబత్తిని ప్రసాద్, కోను లక్ష్మణ్, కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గాజుల మల్లేశం, నల్లపు మల్లేశం, శనిగరపు తిరుపతి, గుండేటి రవి తేజ, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం ఐలాపూర్‌లోని వివేకానందుడి విగ్రహానికి లయన్స్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మల్లాపూర్ మండలం మొగిలిపేటలో యంగ్ టైగర్ యూత్, నడికుడలో యువజన సంఘాల ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు లవకుమార్, ప్రవీణ్, హరీశ్, పవన్, భరత్, రవి, చిన్నారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి, రమణరాజు పాల్గొన్నారు. భీమారం మండలం వెంకట్రావుపేటలో వివేకానందుడి చిత్రపటానికి గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రాడ్యుయేట్ అసోసియేషన్ సభ్యులు చెట్‌పల్లి రాజేశ్, ఎర్ర కాంతయ్య, మైదం రామరాజు, ప్రశాంత్, వెంకటేశ్, ఈ హరీశ్, రాజేశ్, నరేశ్, పత్రి వెంకటేశ్, హరీశ్, ఒడ్డె కల్యాణ్, ఎండీ అబీద్, శేఖర్ పాల్గొన్నారు.

అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి

అలిశెట్టి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, జనవరి 12: ఓట్లు అన్నిమావి.. ఓటర్ల బతుకులు ఎండమావి.. అన్న అలిశెట్టి ప్రభాకర్ మాటలు అక్షర సత్యమని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పేర్కొన్నారు. అలిశెట్టి జయంతి, వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంగడిబజార్‌లో అలిశెట్టి విగ్రహానికి ఆదివారం ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, కవి, చిత్రకారుడు, ఫొటోగ్రాఫర్‌గా సమాజం కోసమే తండ్లాడిన ప్రజాకళాకారుడు అలిశెట్టి ప్రభాకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బోగ గంగాధర్, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక, కౌన్సిలర్లు మేక పద్మ-పవన్, దాసరి లావణ్య, నాయకులు చింత గంగాధర్, వెంకటేశ్వర్లు, వొల్లాల గంగాధర్, రిజ్వాన్, భారత్, వేణుమాధవ్, ప్రణయ్, ప్రతాప్, అజయ్, నవీన్, పవన్, గంగాధర్, పద్మశాలీ సంఘం మాజీ అధ్యక్షుడు వీరబత్తిని శ్రీనివాస్, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే, అలిశెట్టి ప్రభాకర్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, బీజేపీ నాయకులు రవీందర్ రెడ్డి, డాక్టర్ బోగ శ్రావణి, బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అలిశెట్టి ప్రభాకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బరిసే నాయకులు

జగిత్యాల రూరల్, జనవరి 12: పట్టణంలో బరిసే కళా వేదిక జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఆదివారం అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు వెంకటరమణ, అధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి అంజి, కోశాధికారి బోదనపు నటరాజ్, ప్రచార కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతతో యువత ముందుకు సాగాలి

వివేకానందుడి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు

సారంగాపూర్, జనవరి 12: సామాజిక బాధ్యతతో యువత ముందుకు సాగాలని ఐఎంఏ జగిత్యాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. పోచంపేట గ్రామంలో ఆదివారం ఐఎంఏ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 172 మంది గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ కోశాధికారి డాక్టర్ కోటగిరి సుధీర్‌కుమార్, వైద్యులు వడ్లూరి శ్రావణ్‌కుమార్, ఇనుగుర్తి రాజశేఖర్, ఆర్ ప్రశాంత్, రఘురాం, మాజీ సర్పంచ్ రమేశ్, నాయకులు జగదీశ్, పడిగెల గంగారెడ్డి, లింగారెడ్డి, రాయమల్లు, రామన్న, శంకర్, గంగారెడ్డి, రవీందర్, భూమేశ్, భూమారెడ్డి, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ధర్మ పరిరక్షణలో స్వయంసేవకులు ముందుండాలి

మారుతీనగర్, జనవరి 12: ధర్మ పరిరక్షణలో స్వయంసేవకులు ముందుండాలని ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవాహక్ కాచం రమేశ్ పేర్కొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పథసంచలన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కోదండరామాలయ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమారోప్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు శ్రీనివాస్‌రెడ్డి, మామిడాల శివకుమార్, గోనె భూమయ్య, గొల్కొండ నాగరాజు, ఆకు రాజేందర్, వీర్ల వెంకటేశ్వర్లు, లోకేశ్, గుంటుక సదాశివ్, గంగాధర్, గంటేడి విజయ్, అల్లె మధు, బెజ్జారపు మురళి, పోహార్ తుక్కారాం, కళ్యాణ్, వంగరి ద్విజేందర్, స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

వాలీబాల్ టోర్నీ విజేత రాజన్న సిరిసిల్ల జట్టు

కథలాపూర్, జనవరి 12: కథలాపూర్ మండలం ఊట్‌పల్లి గ్రామంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఇన్విటేషన్ వాలీబాల్ టోర్నీ విజేతగా రాజన్న సిరిసిల్ల జట్టు నిలిచింది. కథలాపూర్ మండలం ఊట్‌పల్లి జట్టు ద్వితీయ, కరీంనగర్ ఎస్సారార్ జట్టు తృతీయ, కథలాపూర్ జట్టు నాలుగో బహుమతి సాధించారు. విజేత జట్లకు ఆదివారం నగదుతోపాటు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గజ్జెల స్వామి, మాజీ ఉపసర్పంచ్ ఏజీబీ గణేశ్, ముదాం ప్రవీణ్, పీఈటీలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

కథలాపూర్, జనవరి 12: కథలాపూర్ మండలం దూలూర్ గ్రామంలో క్రికెట్ టోర్నీని ఆదివారం నాయకులు ప్రారంభించారు. కాగా, గ్రామానికి చెందిన జూపాక పోశయ్య స్మారక క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాయితి నాగరాజు, ఎండీ అజీమ్, శ్రీహరి, గోపిడి ధనుంజయ్ రెడ్డి, లింగంగౌడ్, గడ్డం కిరణ్, నల్ల రంజిత్, గడ్డం అరుణ్, ముద్దాం సురేశ్, జూపాక నవీన్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఒకచోట కలిసిన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, జనవరి 12: కోరుట్లలోని మహాత్మా విద్యానికేతన్ హైస్కూల్ 2011-12 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణ శివారులోని ఓ మామిడి తోటలో ఆదివారం నిర్వహించారు. 13 ఏళ్ల తర్వాత మిత్రులంతా ఒకచోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేసి, రోజంతా ఆట పాటలతో సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజేశ్వరి, నిఖిత, శైలజ, మౌనిక, రాణి, సంధ్య, నరేందర్, ప్రశాంత్, వినయ్, సాయి ఈశ్వర్, సోహైల్, శివ, సాహిర్, డెన్నీ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్, సహకార సంఘ సభ్యులు

క్యాలెండర్ ఆవిష్కరణ

పెగడపల్లి, జనవరి 12: పెగడపల్లి మండలం నంచర్ల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆదివారం ధర్మపురిలోని క్యాంపు కార్యాలయంలో విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, సహకార సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు, ఎరువులు సకాలంలో అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ మంత్రి వేణుగోపాల్, విండో కార్యదర్శి రౌతు మధుకర్, డైరెక్టర్లు మల్లేశం, శ్రీనివాస్, నాయకులు సురేందర్, అంజయ్య, సిబ్బంది దామోదర్, రాజు పాల్గొన్నారు.

ఆర్టీఏ జిల్లా సభ్యుడిగా కమటాల శ్రీనివాస్

మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న కమటాల శ్రీనివాస్

జగిత్యాల, జనవరి 12: ఆర్టీఏ జిల్లా సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వు పత్రాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అందజేయగా, ఆదివారం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. కాగా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వూటూరి నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొడ్ల రాజు, వాసవీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు పల్లెర్ల రాజు, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్, వైశ్య ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మెట్‌పల్లి రూరల్, జనవరి 12: నిత్యం యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని స్పైన్ కేర్ డాక్టర్ శశికాంత్ శర్మ పేర్కొన్నారు. మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో వెన్నెముక సంబంధిత వ్యాధులపై ఆదివారం ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య సంరక్షణకు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు నిత్యం యోగా చేయాలన్నారు.

గద్దర్ విగ్రహ ఏర్పాటుకు సన్నాహక సమావేశం

వేదికపై గద్దర్ గళం ఫౌండేషన్ సభ్యులు

జగిత్యాల/జగిత్యాల రూరల్, జనవరి 12: జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో గద్దర్ గళం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్‌లో గద్దర్ విగ్రహం ఏర్పాటు కోసం ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గజ్జెల స్వామి మాట్లాడుతూ, గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలన్నారు. ఉమ్మడి జిల్లాలో విగ్రహ ఏర్పాటు తర్వాత జగిత్యాల జిల్లాలో కూడా ఏర్పాటు చేసే దిశగా దిశా నిర్దేశం చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గద్దర్ గళం ఫౌండేషన్ జిల్లా కన్వీనర్‌గా ఈదుల లక్ష్మణ్ కుమార్, కో-కన్వీనర్‌గా వనతడుపుల అంజయ్యను నియమించినట్లు తెలిపారు. త్వరలోనే అన్ని మండలాల్లో కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భుక్యా గంగాధర్, మల్లిక్‌తేజ, శంకర్, ప్రవీణ్, లక్ష్మణ్, విజయ్, జగన్, సతీశ్‌కుమార్, రాము, వనిత, మానస, నరేశ్, క్రాంతి, నారాయణ, కవులు, కళాకారులు, ఉద్యమకారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

సారంగాపూర్, జనవరి 12: బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మండపంలో ఆదివారం తెలంగాణ ఉద్యమకారుల సంఘం సమావేశం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గర్షకుర్తి రమేశ్, జిల్లా కన్వీనర్ చింతల గంగాధర్ ఆధ్వర్యంలో బీర్‌పూర్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా జక్కుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా చల్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా తొడుసం మల్కు, సహాయ కార్యదర్శులుగా రామచంద్రం, రవి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, అక్కినపెల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, మామిడిపెల్లి ధనుంజయ్ ఎన్నికయ్యారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రమేశ్

సారంగాపూర్, జనవరి 12: తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గర్షకుర్తి రమేశ్‌ను నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసర్ల శ్రీశైలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా కీలక పాత్ర పోషించిన గర్షకుర్తి రమేశ్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

యువతకు స్ఫూర్తి వివేకానందుడు

జగిత్యాల, జనవరి 12: వివేకానందుడి జీవితం నేటి తరానికి స్ఫూర్తి అని విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానందుడి విగ్రహానికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల బల్దియా చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, అదనపు కలెక్టర్ బీఎస్ లత పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ, వివేకానందుడి ఆశయాలను నెరవేర్చడానికి యువత కృషి